



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 208 | గురువారం 31- జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695





## కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో తర్జనభర్జన చేస్తుంది

### : రాంచందర్‌రావు



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు కాంగ్రెస్ పార్టీ విధానాల పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పర్యటించారు. ఈ నేపథ్యంలో.. స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రిజర్వేషన్లపై గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో తర్జనభర్జన చేస్తూ, రాజకీయ లబ్ధి పొందాలనే కుట్ర చేస్తుందని, ఇందులో భాగంగా బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు కేటాయించేందుకు ప్రయత్నిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు.

## ఉగ్రవాదులు ముందే దొరికినా కావాలనే దాచిపెట్టారా?

### : సీపీఐ నారాయణ



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** అబద్దాలు చెప్పడంలో ప్రధాని నరేంద్ర మోడీ , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిట్ట అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. అబద్ధాలు చెప్పేవారిలో గోబెల్స్ మొదటి వారని, అయితే ఆయనను మనం ఎవ్వరం చూడలేదు కానీ మోడీ, కేసీఆర్ ను చూస్తున్నామన్నారు.



- భూమి పరిశీలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన నిసార్ ఉపగ్రహం
- నాసా-ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేసిన అత్యంత ఖరీదైన ఉపగ్రహం నింగిలోకి
- డ్యూయల్-ఫ్రీక్వెన్సీ రాడార్‌తో నిసార్ ప్రపంచంలోనే తొలి అధునాతన ఉపగ్రహం
- ప్రతి 12 రోజులకు భూమి స్కాన్ - వ్యవసాయం, విపత్తు నిర్వహణకు నిసార్ కీలకం
- చైనా, పాక్ సరిహద్దులపై నిఘాకు నిసార్ తోడు - శాస్త్రవేత్తలకు ఉచిత డేటా

# ఇస్రో ఖాతాలో మరో ఘనవిజయం..

## NISAR ఉపగ్రహ ప్రయోగం సక్సెస్



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** ఇస్రో ఖాతాలో మరో విజయం.. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిసార్ ఉపగ్రహ ప్రయోగం సక్సెస్ అయింది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఇస్రో జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (GSLV) -F16 రాకెట్‌లోని నాసా-ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ (నిసార్) ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని రెండవ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించారు. ఐదు సంవత్సరాల మిషన్ జీవితకాలంతో మొదటిసారి ఇస్రో, నాసాలు ఉమ్మడిగా భూమి పరిశీలన ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. భూమి పర్యావరణ వ్యవస్థలు ,సహజ ప్రమాదాలను ఈ ఉపగ్రహం అధ్యయనం చేస్తుంది. GSLV-F16 మిషన్ కూడా GSLVతో సూర్య సమకాలిక ధ్రువ కక్ష్యకు మొదటి మిషన్.

నిసార్‌లో నాసా నిర్మించిన S-బ్యాండ్ (3.2 GHz) రాడార్లు, L-బ్యాండ్ రాడార్ (1.25 GHz) ఉన్నాయి. భూమిని పరిశీలించే ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యూయల్-ఫ్రీక్వెన్సీ రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహంగా నిసార్ నిలిచింది.

## బీసీ బిల్లు కోసం ఢిల్లీలో పోరాటం



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టనున్న పాదయాత్ర యథావిధిగా నేడు ప్రారంభమవుతుంది. బుధవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నిర్ణయించారు. వీటితోపాటు పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు.

## సెర్ప్ ద్వారా మహిళల పేదరిక నిర్మూలన



- మానవ అక్రమ రవాణాపై సమిష్టి పోరాటం అవసరం
- సునీత కృష్ణన్ సేవలకు మంత్రి సీతక్క ప్రశంసలు
- మహిళల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నాం
- మహిళా సంఘాలకు రుణ సదుపాయాలు, బీమా ప్రయోజనాలు
- సామాజిక భద్రతపై ప్రత్యేక దృష్టి

## సమైక్యాంధ్ర కీలు బొమ్మ రేవంత్ రెడ్డి ఆడిస్తున్న నాటకం ఇది

### : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గంపై సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. సాగునీటి విషయంలో సీఎం రేవంత్ సోయి లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. మోత్కూరులో మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నిన్న హుటాహుటిన హెలికాప్టర్‌లో వెళ్లి మరి సముద్రంలోకి సాగర్ నీళ్లు వదిలారు ఉత్తమ్ కుమార్ రెడ్డి అదే హెలికాప్టర్‌లో కన్నెపల్లి పంపు హౌస్ వద్దకు పోయి కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తే 50 లక్షల ఎకరాలకు నీళ్లు అందించొచ్చు అన్న సోయి జానం సీఎం రేవంత్ రెడ్డికి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేదు.

## బెట్టింగ్ యాప్ కేసులో ప్రకాష్ రాజ్ ఈడీ విచారణ పూర్తి

- ఐదు గంటల పాటు సాగిన విచారణ
- జంగిల్ రమ్మీ యాప్‌తో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవు
- ప్రచారమే చేశాను, డబ్బు తీసుకోలేదు
- దుబాయ్ బెట్టింగ్ యాప్‌లపై ఈడీ దృష్టి
- భవిష్యత్‌లో బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయను - ప్రకాష్ రాజ్



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** బెట్టింగ్ యాప్‌ల కేసులో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ విచారణ ముగిసింది. దాదాపు ఐదు గంటల పాటు ఆయన్ని ఈడీ అధికారులు విచారించారు. ఆ క్రమంలో ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి ముఖ్యంగా జంగిల్ రమ్మీ బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసిన వ్యవహారంపై ప్రకాష్ రాజ్‌కు ఈడీ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు నేడే 'సుప్రీం' తుది తీర్పు



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో నేడు సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించనుంది. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్లపై ఇప్పటికే పలుమార్లు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల అనర్హతపై నేడు తుది తీర్పును వెలువరించనుంది.

## అప్పటివరకు విశ్రమించను

### : ఎమ్మెల్సీ కవిత



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** బీసీ బిల్లుల సాధన కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను బుధవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు.. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయడం లేదని ప్రశ్నించారు.

## ట్రంప్ ప్రకటనపై మోడీ ఎందుకు స్పందించట్లేదు..

### - రాహుల్ గాంధీ



## రాజకీయాలు పక్కనబెట్టి ముందు వారి సమస్య తీర్చు..

- గురుకుల విద్యార్థుల పాదయాత్రపై స్పందించిన హరీశ్ రావు

- పదవిలో ఉండి సమస్యలపై స్పందించాలి - విద్యార్థుల గోసను పట్టించుకోండి
- చదువుకోవాల్సిన పిల్లలను రోడ్లపైకి తీసుకురావడం అమానవీయం
- గురుకులల్లో ఆహార సమస్యలు, మానవ హక్కుల నివేదికలపై స్పందించండి - హరీశ్ రావు



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** సమస్యలు పరిష్కరించాలంటూ జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవల్లి మండలం అలంపూర్ గురుకుల విద్యార్థులు చేస్తున్న పాదయాత్రపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.

# కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో తర్జనభర్జన చేస్తుంది : రాంచందర్‌రావు

GHMC పరిధిలో 50 డివిజన్లు బీసీ రిజర్వేషన్ కింద ఉన్నాయి. అయితే గతంలో బీసీలకు రిజర్వ్ చేసిన డివిజన్లలో 35 సీట్లను మజ్లిస్ అభ్యర్థులకు కేటాయించడం వల్ల బీసీల ప్రాతినిధ్యం తగ్గిపోయిందని గుర్తు చేశారు.అలాగే ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చ జరిగితే.. సైన్యంపై, ఆపరేషన్ సిందూర్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం బాధాకరమని అన్నారు. గతంలో ఉరి సర్జికల్ స్ట్రైక్స్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను భారత ఆర్మీ ధ్వంసం చేసింది. ఆ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఇలానే వ్యవహరించిందని గుర్తు చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇదే విధంగా మాట్లాడారు. భారత ఆర్మీ నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్‌పై.. మసూద్ అజర్ చెబుతున్నట్టే... సర్జికల్ స్ట్రైక్స్ జరగలేదని వ్యాఖ్యానించారని. భారత ఆర్మీని కించపరిచేలా మాట్లాడారని ఈ సందర్భంగా రాంచందర్ రావు గుర్తు చేశారు. అలాగే 'ఆపరేషన్ సిందూర్'లో భారత సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపిందని, ఈ దాడుల్లో 9 ఉగ్ర స్థావరాలు ధ్వంసమయ్యాయి. కానీ ఈ విషయంలో భారత సైనికుల త్యాగాలను కించపరిచేలా, పాక్‌కు అనుకూలంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడటం బాధాకరమని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మండిపడ్డారు.

# ఇస్రో ఖాతాలో మరో ఘనవిజయం..

2వేల392 కిలోగ్రాముల బరువున్న నిస్సార్ ఉపగ్రహాన్ని నావెల్ స్వీప్‌సార్ టెక్నాలజీని ఉపయోగించి భూమి నుంచి 743 కి.మీ ఎత్తులో కక్ష్యలో ఉంచారు. ప్రతి 12 రోజులకు సెంటీమీటర్-స్థాయి ఖచ్చితత్వంతో మొత్తం గ్రహాన్ని ఇది స్కాన్ చేస్తుంది. నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ (నిసార్ ) ఒక భారత-అమెరికా సంయుక్త ప్రాజెక్టు. ఇది జూలై 30, 2025న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి GSLV-F16 రాకెట్ ద్వారా సాయంత్రం 5:40 గంటలకు ప్రయోగించారు. నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ (నిసార్ ) ఒక భారత-అమెరికా సంయుక్త ప్రాజెక్టు. ఇది జూలై 30, 2025న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి GSLV-F16 రాకెట్ ద్వారా సాయంత్రం 5:40 గంటలకు ప్రయోగించారు. ఈ మిషన్ సుమారు 1.5 బిలియన్ డాలర్ల వ్యయంతో చేపట్టారు.నిసార్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన భూ పరిశీలన ఉపగ్రహం.

నిసార్ మొట్టమొదటి డ్యూయల్-ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్ (SAR) ఉపగ్రహం. ఇది ఎల్-బ్యాండ్ (నాసా, 1.25 GHz) ,ఎస్-బ్యాండ్ (ఇస్రో, 3.20 GHz) రాడార్‌లను ఉపయోగిస్తుంది. మేఘాలు, చీకటిని దాటి సెంటీమీటర్ స్థాయిలో భూమి కదలికలను గుర్తిస్తుంది. నిసార్ ఉపగ్రహం బరువు 2వేల392 కిలోగ్రాములు.740 కిలోమీటర్ల ఎత్తులో సూర్యుని కక్ష్యలో (SSO) పరిభ్రమిస్తుంది.

నిసార్ అడ్వాన్స్ డ్ రాడార్ ఇమేజింగ్ ద్వారా భూమి ఉపరితలం, మంచు కవర్‌లను 5-10 మీటర్ల రిజల్యూషన్‌తో నెలకు 4-6 సార్లు కొలుస్తుంది. భూకంపాలు, అగ్నిపర్వతాలు, కొండచరియల వంటి విపత్తులను గుర్తించడం, అధ్యయనం చేస్తుంది. హిమానీనదాలు, అంటార్కిటిక్ క్రయోస్పియర్, తీరప్రాంత సముద్రాల పరిశీలనలో కీలకంగా పనిచేస్తుంది. అధిక-రిజల్యూషన్ చిత్రాలతో వ్యవసాయ పరిశోధనలకు సహకరిస్తుంది.

భారత సరిహద్దుల (చైనా, పాకిస్తాన్) నిఘా, 242 కిలోమీటర్ల వెడల్పుతో ప్రతి 12 రోజులకు భూమి ఫోటోలను సేకరిస్తుంది. శాస్త్రవేత్తలు, రైతులు, విపత్తు నిర్వహణ బృందాలకు ఉచిత డేటా అందిస్తుంది.

నిసార్ భూమి ఉపరితల ప్రక్రియలను అర్థం చేసుకోవడం, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో విప్లవాత్మక మార్పులను తీసుకురానుంది.

# బీసీ బిల్లు కోసం ఢిల్లీలో పోరాటం



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టనున్న పాదయాత్ర యథావిధిగా గురువారం ప్రారంభమవుతుంది. బుధవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నిర్ణయించారు. వీటితోపాటు పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు.

బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి... బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి ఆగస్టు 5.6,7 మూడురోజుల పాటు ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం. చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# రాహుల్ గాంధీ అడగరు.. మోడీకి చిత్తశుద్ధి లేదు

## : మాజీ ఎంపీ వినోద్ కుమార్



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** బీసీ బిల్లుపై రాహుల్ గాంధీ అడగరని.. ప్రధాని మోడీకి చిత్తశుద్ధి లేదని మాజీఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టవచ్చని.. ఇప్పుడు చర్చ జరుగుతుందని చెప్పారు. బీసీ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిందని.. ఈ లోపే ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపి నిర్ణయం కోసం వేచి చూస్తున్నారని అన్నారు. సీఎం, మంత్రులు బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీ వెళ్లి ధర్నా చేయాలని నిర్ణయించారని.. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు జరుగుతాయా? లేదా? అని అందరూ చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. ఒకే అంశం మీద బీసీ బిల్లు, ఆర్డినెన్స్ ఉన్నప్పుడు ఆర్డినెన్స్ ఎప్పుడూ ఆమోదానికి నోచుకోదని తమకు ముందే తెలుసన్నారు. కాంగ్రెస్, బీజేపీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండరాదని ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని.. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చకుండా రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదని పేర్కొన్నారు. మొదటి నుంచి తాము అదే వాదిస్తున్నామని.. బీఆర్‌ఎస్ బీసీ లీడర్లు కూడా అదే చెప్పారని స్పష్టం చేశారు. బీజేపీ కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంగా చేస్తామంటున్నారని.. బీసీలకు రిజర్వేషన్లు పెంచని వారు బీసీని సీఎం చేస్తారా అని ప్రశ్నించారు. రాజ్యాంగం 243 డి కి సవరణ చేస్తే బీసీల రిజర్వేషన్లు పెంచవచ్చన్నారు. జీవో, ఆర్డినెన్స్‌ల ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదని చెప్పారు. ధర్నాలు డ్రామాలు కాకుండా రాహుల్‌ను వెంట తీసుకుని రేవంత్ పీఎం దగ్గరకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, లీగల్ సెల్ ప్రతినిధులు జక్కుల లక్ష్మణ్, సి.కళ్యాణ్‌రావు, హరీశ్, కావ్యశ్రీ పాల్గొన్నారు.

# సమైక్యాంధ్ర కీలు బొమ్మ రేవంత్ రెడ్డి ఆడిస్తున్న నాటకం ఇది : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గంపై సూర్యాపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. సాగునీటి విషయంలో సీఎం రేవంత్ సోయి లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. మోత్కూరులో మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నిన్న హుటాహుటిన హెలికాప్టర్‌లో వెళ్లి మరి సముద్రంలోకి సాగర్ నీళ్లు వదిలారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. అదే హెలికాప్టర్‌లో కన్నెపల్లి పంపు హౌస్ వద్దకు పోయి కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తే 50 లక్షల ఎకరాలకు నీళ్లు అందించొచ్చు అన్న సోయి జానం సీఎం రేవంత్ రెడ్డికి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేదు. సమైక్యాంధ్ర కీలు బొమ్మ రేవంత్ ఆడిస్తున్న నాటకం ఇది. అంతా కావాలని కాళేశ్వరాన్ని ఉనికిలో లేకుండా చేసి, బనకచర్లకు అనుమతులు వచ్చేలా చేసి, చంద్రబాబు రుణం తీర్చుకోవడానికి రేవంత్ చేస్తున్న కుట్ర ఇది అని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ద్రోహులు వీళ్ళు.. రేవంత్ ఉత్తమ్ ఇద్దరు ఇద్దరే.. తెలంగాణ రైతులు బాగుంటే ఓర్వడం లేదు. మీకు దమ్ముంటే కాళేశ్వరాన్నీ కేసీఆర్‌కు ఒప్పజెప్పండీ. నాలుగు రోజుల్లో నీళ్లు ఇచ్చి అన్ని చెరువులు, రిజర్వాయర్లు నింపుతాం, ఎస్సారెస్పీ కింద సాగు నీరు ఇస్తాం. మిస్టర్ రేవంత్ నువ్వు తెలంగాణ ద్రోహివి.. తెలంగాణ రైతులు ఉసురు నీకు తగులుతుందని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# బెట్టింగ్ యాప్ కేసులో ప్రకాష్ రాజ్ ఈడీ విచారణ పూర్తి

ఆ యాప్ ప్రమోషన్‌లో భారీగా ప్రకాష్ రాజ్ నగదు తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ యాప్ ప్రమోషన్‌లో భాగంగా ఎంత నగదు వచ్చిందనే కోణంలో ఆయన్ని విచారించినట్లు తెలుస్తుంది. జంగిల్ రమ్మీ యాప్ ద్వారా తనకు ఒక్క పైసా నగదు కూడా రాలేదని ఈ సందర్భంగా ఈడీ అధికారులకు ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే 2016లో జంగిల్ రమ్మీ యాప్‌ను తాను ప్రమోట్ చేశానని ఈడీ అధికారులకు ప్రకాష్ రాజ్ తెలిపారు.



కానీ జంగిల్ రమ్మీ యాప్ యాజమాన్యంతో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరగలేదని ఈడీ అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. బెట్టింగ్ ఆడి ఎవరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు.బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ప్రకాష్ రాజ్‌కు ఇటీవల ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి ప్రకాష్ రాజ్ విచారణకు హాజరయ్యారు. అందులో భాగంగా దుబాయ్‌కి చెందిన బెట్టింగ్ యాప్స్ నుంచి ప్రకాష్ రాజ్ లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు.

ఆ దిశగా ఆయన్ని విచారించారు. దుబాయ్ నుంచి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్స్‌ను పలువురు ప్రముఖ నటులు ప్రమోట్ చేశారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులకు బెట్టింగ్ యాప్స్ ద్వారా వచ్చిన నగదును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు.అందులో భాగంగా గత ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను వారు పరిశీలించారు. అలాగే గతంలో జరిగిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై వారికి ప్రకాష్ రాజ్ స్పష్టత ఇచ్చారు. జంగిల్ రమ్మీతో కాంట్రాక్ట్ పూర్తయ్యాక.. మళ్లీ రెన్యూవల్ చేయలేదని వారికి స్పం చేశారు. అలాగే భవిష్యత్తులో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయనని ఈడీ అధికారుల ఎదుట ప్రకాష్ రాజ్ స్పష్టం చేసినట్లు తెలుస్తుంది.

# ఉగ్రవాదులు ముందే దొరికినా కావాలనే దాచిపెట్టారా? : సీపీఐ నారాయణ

**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** అబద్ధాలు చెప్పడంలో ప్రధాని నరేంద్ర మోడీ , బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ దిట్ట అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. అబద్ధాలు చెప్పేవారిలో గోబెల్స్ మొదటి వారని, అయితే ఆయనను మనం ఎవ్వరం చూడలేదు కానీ మోడీ, కేసీఆర్ ను చూస్తున్నామన్నారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రతి ఘటనను రాజకీయ లబ్ధికోసం వాడుకుంటోందని బరితెగించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నప్పుడే పహెల్గాం టెర్రరిస్టులు హతమయ్యారని వార్తలు వచ్చాయి. ముందే ఉగ్రవాదులు దొరికినా ఇప్పటి వరకు కావాలనే దాచిపెట్టారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాల సహకారం తీసుకుని టెర్రరిజాన్ని అంతం చేయాలన్నారు. అమర్ నాథ్ యాత్రకు 7.50 లక్షల మంది భద్రతా బలగాలు ఉన్నాయని బలగాలు ఉండగానే ఉగ్రదాడులు ఎలా జరిగాయని ప్రశ్నించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో చనిపోయిన వారికి కోటి రూపాయలు పరిహారం ఇస్తే పహెల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారికి లక్ష మాత్రమే పరిహారం ఇస్తున్నారని మండిపడ్డారు. పహెల్గాం ఉగ్రదాడిని బీజేపీ రాజకీయాలకు వాడుకుంటోందని ఇది శవాల మీద పేలాలు ఏరుకోవడమేనని ఎద్దేవా చేశారు.

# రాజకీయాలు పక్కనబెట్టి ముందు వారి సమస్య తీర్చు.. సీఎం రేవంత్‌కు హరీశ్ రావు విజ్ఞప్తి



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** 'స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసం పాదయాత్ర చేయడం కాదు.. గురుకుల పిల్లల పాదయాత్రపై దృష్టి సారించాలి. దిగజారుతున్న గురుకుల వ్యవస్థను కాపాడాలి. ప్రశ్నించిన వారిపై, ప్రతిపక్షాలపై జులుం ప్రదర్శించే రేవంత్ రెడ్డి గురుకుల విద్యార్థులకు ఏమని సమాధానం చెబుతారు. పరిపాలన గాలికి వదిలేసి, అనునిత్యం రాజకీయాలు చేసే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయం. తరగతి గదుల్లో ఉండాల్సిన భావి భారత విద్యార్థులను నడిరోడ్డు ఎక్కించిన దుర్మార్గ చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది. చదువుకోవాల్సిన పిల్లలను పట్టెడు అన్నం కోసం, తాగు నీళ్ళ కోసం పాదయాత్రలు చేసే దుస్థితి కల్పించింది నీ అసమర్థ పాలన. మాకు న్యాయం కావాలని అన్నందుకు పోలీసులను పెట్టి, బలవంతంగా డీసీఎంలలో విద్యార్థులను తరలించిన నీచమైన చరిత్ర ఈ ఇందిరమ్మ రాజ్యానిది. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు, సమస్యలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక అడిగినా ప్రభుత్వంలో చలనం కలుగదా?. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరువు.. మీ పాలనలో రోజు రోజుకీ పతనమవుతున్న గురుకుల వ్యవస్థను గాడిన పెట్టు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసం మరోసారి పాదయాత్ర డ్రామాలు మొదలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ.. గురుకుల విద్యార్థులు చేస్తున్న పాదయాత్రల మీద ముందు దృష్టి సారించాలి' అని సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు.

# అప్పటివరకు విశ్రమించను: ఎమ్మెల్సీ కవిత

**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** బీసీ బిల్లుల సాధన కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను బుధవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు.. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని.. పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. 72 గంటల నిరాహార దీక్షకు అనుమతి కోసం దరఖాస్తు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని జాగృతి నాయకులు దరఖాస్తు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీకి ఈ మేరకు దరఖాస్తు లేఖను అందజేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కవిత చేపట్టబోయే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# సెర్ప్ ద్వారా మహిళల పేదరిక నిర్మూలన

**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** బుధవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నాంపల్లి లోని ఫ్యాప్సి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల్లో ఉండే పేదరికం నిర్మూలించేందుకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని అన్నారు.మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ప్రజ్వల ఫౌండేషన్ చైర్మన్ సునీత కృష్ణన్ కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.

సునీత కృష్ణ న్ 32 వేల మంది అమ్మాయిలు మహిళలని వ్యభిచార కుపం నుంచి విముక్తి కల్పించారని.. ఆమె బాటలో అమ్మాయిలు మహిళల కోసం పనిచేస్తున్న ఆరుగురు ప్రముఖులను ఈరోజు సన్మానించుకున్నామని అన్నారు సీతక్క. మానవ అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉంటుందని.. ఆ ముఠా గురించి మాట్లాడాలంటే సామాన్యులు భయపడతారని అన్నారు. అలాంటిది ప్రాణాలకు తెగించి మానవ అక్రమ ముఠా పై పోరాటం చేస్తున్న ప్రజ్వల అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు సీతక్క. మహిళల శరీరాలతో వ్యాపారం చేసి దుర్మార్గులు సమాజంలో ఉన్నారని.. వీళ్ళతో వ్యాపారం చేసి ఆస్తులు కూడ పెట్టే వారికి తల్లి అక్కా చెల్లెలు లేరా అని ప్రశ్నించారు.

ఇంట్లో మహిళలను పెట్టుకుని, ఇతర మహిళలతో వ్యాపారాలు చేయడం సిగ్గుచేటని.. మహిళా భద్రత కోసం మా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు సీతక్క. వేల కోట్ల మేర బ్యాంకులో నుంచి రుణ సదుపాయం కల్పించామని.. వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. మహిళా సంఘ సభ్యురాళ్లకి 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా అమలు చేస్తున్నామని.. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదు.. అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు సీతక్క.

మానవ అక్రమ రవాణాపై సమిష్టి పోరాటం చేయడం ద్వారా ఆ భూతాన్ని అంతం చేయవచ్చని.. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని.. శిక్షతోపాటు శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళల పై నేరాలను అరికట్టవచ్చని అన్నారు సీతక్క.

# ట్రంప్ ప్రకటనపై మోడీ ఎందుకు స్పందించట్లేదు..- రాహుల్ గాంధీ



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేసిన వాదనలను ప్రధాని మోడీ నేరుగా ఖండించకపోవడంపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఫైర్ అయ్యారు. స్పష్టమైన కారణాల వల్లే ప్రధాని ఈ అంశంపై మాట్లాడలేకపోతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో రాహుల్ బుధవారం మీడియాతో మాట్లాడారు. 'ట్రంప్ అబద్ధం చెప్పలేదని స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే మోడీ నేరుగా ఆ విషయంపై స్పందించలేదు. సీజ్ ఫైర్ విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ప్రధాని మోడీ కాల్పుల విరమణపై మాట్లాడితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా మాట్లాడతారు. ఆయన అన్ని నిజాలను బయట పెడతారు. అందుకే మోడీ మౌనంగా ఉన్నారు' అని వ్యాఖ్యానించారు. ట్రంప్ తన వాణిజ్య ఒప్పందాన్ని కోరుకుంటున్నందున కాల్పుల విరమణపై నిరంతరం ప్రకటనలు చేస్తున్నారని, ట్రేడ్ డీల్ విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం ఎలా పని చేస్తుందో వేచి చూడాలన్నారు. అంతకుముందు రోజు కూడా లోక్ సభలో ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా ప్రధాని మోడీపై రాహుల్ విరుచుకుపడిన విషయం తెలిసిందే.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. నేడే 'సుప్రీం' తుది తీర్పు



**న్యూస్ డెస్క్, 30 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో నేడు సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించనుంది. బీఆర్‌ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్లపై ఇప్పటికే పలుమార్లు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల అనర్హతపై నేడు తుది తీర్పును వెలువరించనుంది. ఇరు పక్షాల వాదనలను విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆ 10 మంది ఎమ్మెల్యేల భవితవ్యం రేపు తేలనుంది. 'సుప్రీం' తీర్పుపై ఆ ఎమ్మెల్యేలతో పాటు, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. రేపు ఉదయమే తీర్పు వచ్చే అవకాశముంది.

# ప్రతిష్టాత్మక డాక్టర్ సినారే అవార్డును స్వీకరించిన ఆచార్య డాక్టర్ మద్దెల

## మద్దెలను సత్కరించి అభినందించిన విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు!

**కొత్తగూడెం, 30 జూలై (కెరటం న్యూస్):** విద్యా రంగంలోనూ సామాజిక సేవా రంగంలోనూ కళా రంగంలోనూ ఆల్ రౌండ్ ప్రతిభను కనబరుస్తూ, సామాజిక చైతన్యం కోసం పాటుపడుతూ, అవసరత ఉన్నవారికి అన్నివేళలా చేయూతనిస్తూ, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో పాటు ఇంకా ఎన్నో జాతీయ రాష్ట్ర అవార్డులు పొంది , ఇటీవలనే అత్యంత ప్రతిష్టాత్మకరమైన తెలుగు భాషకు పట్టము కట్టి ప్రాణ ప్రతిష్ట చేసిన, కవి రచయిత సాహితీ వేత్త, సినీ గీత రచయిత, గజల్స్ పండితుడు, తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్, పద్మశ్రీ పద్మభూషణ్ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణ రెడ్డి పేరున ప్రతిష్టాత్మక డాక్టర్ సినారె సాహిత్య సేవా పురస్కారాన్ని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఇటీవల హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో అతిరథ మహారథుల చేతుల మీదుగా తీసుకోవడం మన జిల్లాకే కాకుండా, విద్య రంగానికి కూడా గర్వకారణమని సుజాతనగర్ మండల విద్యాధికారిణి లీల ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఇటీవల ప్రతిష్టాత్మక ర డాక్టర్ సి. నారాయణరెడ్డి సాహిత్య సేవా పురస్కారాన్ని అందుకున్న శుభ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మధ్యలో మాట్లాడుతూ.. చరిత్రను సృష్టించిన మహానుభావులైన త్యాగధనుల జీవిత చరిత్రలను అవపాసన పట్టి వాటిని నా జీవితంలో అన్వయించుకొని, దేవుడు ఇచ్చిన దేవుడు చెప్పిన ఉత్తమమైన మానవ జన్మకు సార్ధకతగా స్వాగతం గురించి కాకుండా ఎక్కువగా సంఘ హితం గురించి ఆలోచిస్తానని, ఏసుక్రీస్తు చెప్పినట్లుగా నిన్నువలని పొరుగు వారిని ప్రేమించుము, భగవద్గీత చెప్పినట్లుగా మానవసేవే మాధవసేవ, ఖురాన్ చెప్పినట్లుగా పేదవారిని విధవరాండ్రను చిన్నపిల్లలను అక్కున చేర్చుకొనుము ఆదరించుము అన్న సూక్తులను ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ



సంతోషంగా సమాన ఫలాలను సమాన హక్కులను సమాన స్వాతంత్రాన్ని అనుభవిస్తూ సంతోషంగా గడపాలని అన్నా భారతరత్న అంబేద్కర్ బాబాసాహెబ్ చెప్పినట్లుగా అంతేకాకుండా, వారు చెప్పిన పే బ్యాక్ టూ ద సొసైటికి కట్టుబడి నా జీవితంలో 60 శాతం సామాజిక హితానికి ఉపయోగిస్తున్నానని కరతాల ధ్వనుల మధ్య తెలిపినారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సుజాతనగర్ మండల విద్యాశాఖ అధికారిని లీల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పూర్ణిమ, సింగభూపాలెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, సుజాతనగర్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ రామ్ దాస్, రిసోర్స్ పర్సన్స్ బిక్కులాల్ ,శ్రీనివాస్, కుమారస్వామి, ఉపాధ్యాయ నాయకులు మంగీలాల్, నరసింహ, భీముడు, నాగమణి ,తేజవత్ కమల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు అందించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**కొత్తగూడెం, 30 జూలై (కెరటం న్యూస్):** భద్రాద్రి జిల్లా కొత్తగూడెంకు చెందిన ట్రాన్ జెండర్ ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకురావడంతో 5లక్షల 50 వేల రూపాయల విలువైన జర్మన్ టెక్నాలజీతో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలును వారికి విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం - వడ్డెబోయిన

**ఖమ్మం టౌన్, 30 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని 25వ డివిజన్లోని పలు వీధులు అద్దంకి వారి వీధి, రిక్క బజార్, బేబీ మూన్ స్కూల్ సందు, కుమ్మరి బజార్, హాజరయ్యా నగర్ ఎస్సీ కాలనీకి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన సారధ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇంచార్జ ఖాదర్ బాబా కాంగ్రెస్ నాయకులు ముక్తార్ విచ్చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసినారని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా పలు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నేడు పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేశారని అన్నారు. కృషి చేసిన ఘనత రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని తుంగలోకి తొక్కారని ఎద్దెన చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసర పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు మార్కపుడి నాగభూషణం, గార్ల వెంకన్న, కోలికపొంగు రామారావు, నగర బీసీ సెల్ నాయకులు బండారు శ్రీను, ఏరువా కృష్ణమూర్తి, ఎలగందుల శ్రీను, ఎర్రగుంట ఉదయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రముఖులు ముదులాగరి ఈశ్వర్ లింగం, రాకోండె కృష్ణ,గోజే వీరన్న, మైనార్టీ నాయకులు ఎస్కె ఖాజా, మహమ్మద్ జానీ, కందికొండ శ్రీను, పెంటి లక్ష్మయ్య, మహిళలు కంబాల అచ్యుత,





ఎస్.కె సైదాబీ, చాంద్ బి, ముంతాజ్, హారిఫా, నిజాంబి, పంది ఉమా, పంది రమ్య, డివిజన్ ఆఫీసర్ నిరోష, ఆర్పీలు వసంత, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభించిన బీఆర్ఎస్ నేతలు

## మాజీ ఎంపీ నామ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు హాజరు



**ఖమ్మం బ్యూరో, 30 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆశీర్వాదాలు పరామర్శలు

## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన





**ఖమ్మం బ్యూరో, 30 జూలై (కెరటం న్యూస్):** బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అహ్మద్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధ-వెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వాదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్త్యవులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వద్దే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, మస్తాన్, రఘు, దేశబోయిన మంగారావు, నారుమళ్ల వెంకన్న, ఎదునూరి శ్రీను, వాసిరెడ్డి సుబ్బారావు, రామ సీత, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరరావు, షారుక్ లతో పాటు తెలుగుదేశం నాయకులు నరేష్, భూపతి, అంజి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

## చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాం

## మిలియన్ మొక్కల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకోవడం అభినందనీయం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

## ఎస్ సి బి నగర్-మోడ్రన్ ఇక్రా పాఠశాలలో కోటి మొక్కల నాటే ప్రక్రియని ప్రారంభించిన సాబీర్ పాషా



**కొత్తగూడెం, 30 జూలై (కెరటం న్యూస్):** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు మొక్కలు విరివిగా నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ఎస్ సి బి నగర్ మోడ్రన్ ఇక్రా పాఠశాలలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేపట్టిన మిలియన్ మొక్కల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. వాతావరణంలో వస్తున్న పెను మార్పులకు కారణం సమతుల్యత లోపించడమే నన్నారు. జీవకోటి మనుగడకు మొక్కలు ప్రధానమని ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు పరిరక్షించాలని సూచించారు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ మిలియన్ మొక్కలు పంపేందుకు, నాటేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఈ సంస్థను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, ఎస్ కె ఫహీమ్, ప్రిన్సిపాల్ బాసిత్, మొక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ, తాతా మధు, సండ్ర



**ఖమ్మం బ్యూరో, 30 జూలై (కెరటం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామ వాస్తవ్యులు తమిర వెంకటరెడ్డి, అనితల కుమార్తె వివాహం ఖమ్మం బైపాస్ రోడ్డు లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ ఫోరం ఏకగ్రీవం

**ఖమ్మం టౌన్, 30 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ కార్యాలయం లో తెలంగాణ ఇరిగేషన్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. ఈ ఎన్నికల అధికారిగా టి.ఎన్.జి.ఓస్ ఖమ్మం జిల్లా, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెద్దినేని రాధాకృష్ణ గారు వ్యవహరించారు. ఈ ఫోరం అధ్యక్షులుగా డి.రాజకుమార్, కార్యదర్శిగా భరత్ రెడ్డి, కోశాధికారి గా లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇరిగేషన్ శాఖ కి సంబంధించి దీర్ఘకాలిక సమస్యలు 317 సరిగా అమలు కాకపోవడం, స్థానికం గా పదోన్నతులలో అన్యాయం జరగడం వంటి సమస్యలు ఈ ఎన్నిక సందర్భంగా సభ్యులు ప్రస్తావించారు. నూతనం గా ఎన్నుకున్న కార్యవర్గాన్ని ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ అభినందించారు ఈ నాటి ఎన్నిక లో కార్యవర్గ సభ్యులుగా నాగేశ్వర రావు, భీముడు, రవితేజ, గోవిందు, హరిప్రసాద్, శ్రీనివాసులు, కృష్ణ కుమారి, బీబ్సాహెబ్, రాము, శ్రీనివాస్ రావు, రామకృష్ణ, వాసు, అబ్దుల్, యాకూబ్, మదార్ లు ఎన్నికయ్యారు





D. Raja Kumar, Sr.Asst



J. Bharath Reddy, Sr.Asst.



Ch.Lenin, Jr.Asst.

## పెన్షనర్ల బకాయిలను తక్షణం చెల్లించండి

**తాత్సారం చేస్తే ప్రత్యక్ష ఆందోళన తప్పదు**

**ఖమ్మంలో ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో ప్రదర్శన**

**అంబేడ్కర్ విగ్రహానికి వినతి**



**ఖమ్మం బ్యూరో, 30 జూలై (కెరటం న్యూస్):** ఏడాదిన్నర కాలంగా పెండింగ్ లో ఉన్న పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదే రీతి తాత్సారం చేస్తే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి బకాయిల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఆధ్వర్యంలో స్థానిక కృషి భవన్ నుంచి జెడ్పి సమీపంలోని అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ 2024 ఏప్రిల్లో ఉద్యోగ విరమణ చేసిన వారికి సైతం బకాయిలు చెల్లించ లేదని వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని ఒక ఖమ్మం జిల్లాలోనే రెండు వేల మంది పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వెంటనే ఉద్యోగికి రావాల్సిన బకాయిలను సత్వరం చెల్లించారని ఆయన గుర్తు చేశారు. పెన్షనర్లకు ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, గ్రంథాలయ, మార్కెటింగ్ శాఖలోని ఉద్యోగులకు కూడా ట్రెజరీ ద్వారా పెన్షన్లు చెల్లింపు పద్ధతిని ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 20 సంవత్సరాల ఉద్యోగ జీవితం పూర్తి చేసిన వారికి పూర్తి పెన్షన్ చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని ఖమ్మం ఎస్టివోను పెన్షనర్ల ఇబ్బందుల దృష్ట్యా జెడ్పి కార్యాలయంకు మార్చాలని పుల్లయ్య డిమాండ్ చేశారు. డిఆర్ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని పిఆర్సిపై సత్వరం ప్రకటన చేయాలని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పెన్షనర్లకు ఆర్టిసిలో 50 శాతం రాయితీపై ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, కోశాధికారి కనపర్తి వెంకటేశ్వర్లు, సంఘ బాధ్యులు ఐవి భాస్కరాచారి, వి. మనోహర్రాజు, మేరీ ఏసుపాదం, శరత్ బాబు, తాడి అంజలి, జి. –లక్ష్మి సుజాత, అన్నమ్మ, ప్రసాదరావు, రాంకోటారెడ్డి, నాగప్రసాద్, కిషన్ రావు, జెల్లా వెంకటేశ్వర్లు, కంచుమర్తి పుల్లయ్య, రవీందర్, కృష్ణయ్య, గుర్రాల శ్రీనివాసరావు, రామనాథం, నర్సయ్య, కోట్యా తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీది దొరల పాలన - కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన

### మల్లు నందిని విక్రమార్క



**మధిర, 30 జూలై (కెరటం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీది దొరల పాలన కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది మహిళా ప్రభుత్వం మహిళల కలలను నిజం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. భట్టి విక్రమార్కని మధిర నియోజకవర్గ ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారనీ, నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉందన్నారు. 18 నెలలుగా ఎన్నో నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చారని అమె అన్నారు. ఈ అభివృద్ధి అంతా ప్రజలకు కార్యకర్తలే తెలియజేయాలని, వంగవీడు గ్రామంలో రూ. 600 కోట్లతో లిఫ్ట్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.ఆ లిఫ్ట్ ఇరిగేషన్ తో ఎర్రుపాలెం మండలం వరకు పంటలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం లభిస్తుందని తెలిపారు. మధిర నియోజకవర్గంలో అనేక గ్రామాలకు సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భట్టి విక్రమార్క ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పులను తీర్చుకుంటూ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖునే జీతాలను చెల్లిస్తున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము, రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. భట్టి విక్రమార్క అమెరికాలో స్కూల్స్ కంటే అన్ని విధాల మెరుగైన సౌకర్యాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ మన నియోజకవర్గంలో నిర్మిస్తున్నారు. నూటికి నూరు శాతం నియోజకవర్గంలో సర్పంచులను గెలిపించుకునే బాధ్యత మన పైన ఉన్నదని అన్నారు. మాటూరు ట్యాంక్ బండుకు 90 లక్షలు,మధిర ట్యాంక్ బండుకు అదనంగా 6 కోట్లను, నియోజకవర్గంలో అనేక లింకు రోడ్లను నిర్మించారు. మండల కమిటీ సహకారంతో అన్ని గ్రామ పంచాయతీలను ఎగగ్రీవం చేసుకునే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు పైనే ఉంది ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని కూడా కలుపుకుంటూ పోవాలి.అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలి.అందరూ మనవారేనని అమె తెలిపారు. ఇ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ‘కింగ్‌డమ్’ విడుదలకు ముందు

## విజయ్ దేవరకొండ ఎమోషనల్ పోస్ట్

**మూవీ న్యూస్, 30 జూలై (కెరటం న్యూస్):** టాలీవుడ్ యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన భారీ యాక్షన్ చిత్రం ‘కింగ్‌డమ్’ విడుదలకు సిద్ధమయిన విషయం తెలిసిందే. ఈ సినిమా జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు.



“సూరి(కింగ్‌డమ్‌లో విజయ్ పాత్ర పేరు) నిండా ఆగ్రహంతో ఉన్నాడు. కానీ, అభిమానుల ప్రేమ వల్ల నేను మాత్రం ఈరోజు ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నాను. మీ అందరికీ నా ప్రేమ, కౌగిలింతలు. రేపు థియేటర్లలో కలుద్దాం” అని విజయ్ దేవరకొండ రాసుకొచ్చాడు. ‘జెర్సీ’ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. ఇందులో విజయ్ దేవరకొండతో పాటు సత్యదేవ్ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## మెరుపు వేగంతో.. ఉస్తాద్ భగత్‌సింగ్




**మూవీ న్యూస్, 30 జూలై (కెరటం న్యూస్):** ఒకవైపు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే... మరోవైపు తన సినిమాల ప్రచార కార్యక్రమాల్ని, చిత్రీకరణ పనుల్ని పరుగులు పెట్టించారు పవన్‌కల్యాణ్. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ‘హరి హర వీరమల్లు’ కోసం విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. మరోవైపు ఉప ముఖ్యమంత్రిగా కేబినెట్ సమావేశాలకీ హాజరయ్యారు. మధ్య మధ్యలో తన కొత్త చిత్రం ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ చిత్రీకరణనీ కొనసాగించారు. హరీశ్‌శంకర్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. పవన్‌కల్యాణ్, ఇతర తారాగణంపై ఇటీవలే పతాక సన్నివేశాల్ని తెరకెక్కించారు.

భావోద్వేగాలతో కూడిన కొన్ని సన్నివేశాలతోపాటు, నబకాంత నేతృత్వంలో కీలకమైన యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కించారు. పవన్‌కల్యాణ్ అత్యుత్తమ నటనా ప్రదర్శనతో ఈ సన్నివేశాలు ఎంతో అద్భుతంగా వచ్చాయని... అభిమానులతోపాటు, మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియుల్ని మరింతగా మెప్పిస్తాయని నిర్మాతలు చెప్పారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్‌కల్యాణ్‌కి జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటిస్తున్నారు.

## అందం కోసం అలా చేయడంలో తప్పేం లేదు



**మూవీ న్యూస్, 30 జూలై (కెరటం న్యూస్):** అందంగా కనిపించాలని ఎవరికి మాత్రం ఉండదు చెప్పండి. అందులోను హీరోయిన్ ల గురించి చెప్పాల్సిన పని లేదు.. తెరపై బ్యూటీఫుల్‌గా కనిపించడం కోసం జిమ్ అని వర్కౌట్ అని డైటింగ్ అని నానా తంటాలు పడతారు. మరి కొంత మంది అయితే సర్జరీలు కూడా చేయించుకుంటారు. అలాంటి హీరోలు హీరోయిన్‌లు చాలా మంది ఉన్నారు. అయితే తాజాగా బాలీవుడ్ నటి కాజోల్ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె నటించిన తాజా సినిమా ‘సర్ జమీన్’ ఇటీవల ఓటీటీ ప్లాట్‌ఫామ్ ‘జియో హాట్‌స్టార్’లో విడుదలైంది. ప్రమోషన్ సందర్భంలో మీడియాతో మాట్లాడుతూ, అందం పట్ల తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారు.

“ఈ రోజుల్లో అందంగా కనిపించాలనుకోవడం మామూలే. అందుకోసం కాస్మొటిక్ సర్జరీలు చేసుకోవడంలో తప్పేమీ లేదు. కానీ దీనికోసం మహిళలనే బ్లేమ్ చేయడం సరైనది కాదు. సినీ పరిశ్రమలో చాలా మంది పురుషులు కూడా ఇవే చేస్తున్నారంటూ నిజాన్ని ఒప్పుకోవాలి, అని అన్నారు కాజోల్. ఆమె అభిప్రాయం ప్రకారం, కెమెరా ముందు ఉండే వారు తమను బాగా ప్రెజెంట్ చేసుకోవడం అవసరమే. అందం కోసం ప్రయత్నించడం తప్పకాదు. అలాంటి వారిని విమర్శించకుండా అర్థంతో చూడాలన్నది ఆమె సందేశం. అలాగే వయసు గురించి మాట్లాడిన కాజోల్, “సోషల్ మీడియాలో నా వయసు ఎందుకంత సమస్యగా మారిందో అర్థం కావడం లేదు. నా దృష్టిలో వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ఇంకా జీవించాల్సిన ఎన్నో అద్భుతమైన సంవత్సరాలు నా ముందున్నాయి,” అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి, ముఖ్యంగా ఆమె స్పష్టత, ధైర్యానికి నెటిజన్ల నుంచి ప్రశంసలు వచ్చాయి.